25న ఎల్‌బీనగర్ చౌరస్తాలో విద్యాదీక్ష

సోషల్ జస్టిస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చామకూర రాజు



మన్సూరాబాద్: తెలంగాణ ప్రభుత్వం తక్షణమే విద్యాశాఖకు మంత్రిని ప్రకటించి, రాష్ట్ర బడ్జెట్‌లో 33 శాతం విద్యాశాఖకు కేటాయించాలని సోషల్ జస్టిస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చామకూర రాజు డిమాండ్ చేశారు. ఈ నెల 25న ఎల్‌బీనగర్‌లోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద చేపట్టనున్న విద్యాదీక్షా వాల్ పోస్టర్‌ను మన్సూరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం వద్ద బుధవారం ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలన్నారు. ప్రైవేటు, కార్పొరేట్ విద్యా వ్యవస్థను నియంత్రించాలని డిమాండ్ చేశారు. దీక్షా కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నవభారత్ సేవా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండల్‌గౌడ్, తెలంగాణ వనరుల పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు గోర శ్యాంసుందర్‌గౌడ్, సోషల్ జస్టిస్ పార్టీ కో ఆర్డినేటర్ కేవీ గౌడ్, మేడిగ శ్రీధర్ పాల్గొన్నారు.

సీఐటీయూ ఆర్థిక సాయం



బీమానాయక్ కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న సీఐటీయూ నాయకులు

చైతన్యపురి: ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్‌తో అకాల మరణం పొందిన ప్రైవేట్ అపార్టుమెంట్స్ వాచ్ మన్, సెక్యూరిటీ గార్డ్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి డి. బీమానాయక్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. బుధవారం జరిగిన కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్ చేతుల మీదుగా బీమానాయక్ భార్యకు రూ. 65 వేల పోస్టాఫీస్ ఫిక్స్‌డ్ బాండులు అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. చంద్రమోహన్, ఉపాధ్యక్షుడు కీసరి నర్సిరెడ్డి, రామ్మోహన్, ఎం.వీరయ్య, ఆలేటి ఎల్లయ్య, సీహెచ్ వెంకన్న, చైత్య, సీహెచ్ మల్లేశం, రాములు పాల్గొన్నారు.

ఎన్‌ఎస్‌సీ క్రికెట్ జట్టుకు ఎంపిక హర్షణీయం

చంపాపేట: పిర్జాదీగూడ ఎన్‌ఎస్‌సీ అకాడమీ అండర్–19 క్రికెట్ జట్టుకు చంపాపేట డివిజన్ కటకోని కుంట కాలనీకి చెందిన శివాజీగౌడ్ ఎంపిక కావటం హర్షణీయమని డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన శివాజీగౌడ్‌ను కర్మన్‌ఘాట్‌లోని తన నివాసానికి ఆహ్వానించి అభినందించారు. అనంతరం క్రికెట్ కిట్‌ను అందజేశారు. కార్యక్రమంలో విశాల్, దశరథగౌడ్ పాల్గొన్నారు.



శివాజీగౌడ్‌కు క్రికెట్ కిట్‌ను అందజేస్తున్న వంగ మధుసూదన్‌రెడ్డి

అర్హులకు పథకాలు అందేలా కృషి

ఎమ్మెల్యే అహ్మద్ బలాల



కల్యాణలక్ష్మి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే

మలక్‌పేట: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులకు అందేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే అహ్మద్ బలాల అన్నారు. పంజేషాహలోని కార్యాలయంలో బుధవారం సైదాబాద్ మండలానికి చెందిన 83 మందికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదింటి ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం ఓ వరం లాంటిదని అన్నారు. రూ.83,09,628 విలువ గల చెక్కులను పంపిణీ చేశామని తెలిపారు. సపోటా బాగ్, ముంతాజ్‌కాలనీ, అమీన్‌కాలనీ, అక్బర్ బాగ్, కుర్మగూడ, న్యూ సైదాబాద్ కాలనీ, పూసలబస్తీ, గ్రీన్‌ల్యాండ్ కాలనీ, జయనగర్, శంకేశ్వర్‌బజార్, సైదాబాద్, శాలివాహననగర్, మూసారంబాగ్ బడాబజార్, సాయినగర్, అంబేద్కర్ నగర్, మూసారంబాగ్‌లకు చెందిన లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆర్ఐ మధుసూదన్ రెడ్డి, ఎంఐఎం నాయకులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యం వహిస్తే సహించబోం

చంపాపేట: సర్కిల్ శానిటేషన్ సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని బిఎన్‌రెడ్డి డివిజన్ కారొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి హెచ్చరించారు. బుధవారం డివిజన్ పరిధిలోని ఎన్‌జీఓ కాలనీవాసుల ఫిర్యాదు మేరకు కాలనీలో పాదయాత్ర నిర్వహించారు. పేరుకుపోయిన చెత్తకుప్పలు, మురుగు సమస్యను పరిశీలించారు. వెంటనే శానిటేషన్ సిబ్బందిని పిలిపించి చెత్తను డంపింగ్ యార్డ్‌కు తరలించారు. కార్యక్రమంలో సర్కిల్ సిబ్బంది నరేంద్ర, అజీముద్దీన్, రామ్‌చందర్, సంజీవరెడ్డి, నాయకులు జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సర్కిల్ సిబ్బందితో కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

యాకుత్‌పురా బీజేపీ కన్వీనర్‌గా వెంకట్‌రెడ్డి



చంచల్‌గూడ: భాగ్యనగర్ జిల్లా యాకుత్‌పురా అసెంబ్లీ బీజేపీ కన్వీనర్‌గా కుర్మగూడ డివిజన్‌కు చెందిన బండ వెంకట్‌రెడ్డి నియమితులయ్యారు. బుధవారం పార్టీ సమావేశం కుర్మగూడలోని శిశుమందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు సహదేవ్‌యాదవ్, జిల్లా అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి వెంకట్‌రెడ్డికి నియామకపత్రం అందజేశారు. వెంకట్‌రెడ్డి బాల్యం నుంచి ఆర్ఆర్‌ఎస్‌లో కీలకంగా వ్యవహరించాడు. అనంతరం బీజేపీలో మూడు పర్యాయాలు డివిజన్ అధ్యక్షుడిగా పని చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు వీరేందర్‌యాదవ్, నిరంజన్‌యాదవ్, సుధీర్, ఉగాది మహేశ్, శ్రీనాథ్, చంద్రశేఖర్, ధీరజ్, మహేశ్ తదితరులున్నారు.

ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదినం

నాగోలు: రాహుల్‌గాంధీ జన్మదినం సందర్భంగా కొత్తపేట డివిజన్‌లోని శివమ్మనగర్ ప్రభుత్వ పాఠశాలలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎండీ షరీఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో చైతన్యపురి డివిజన్ అధ్యక్షులు సురేందర్ రెడ్డి, చంపాపేట్ డివిజన్ అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, బద్రి, తోకటి కిరణ్, శివ తదితరులు పాల్గొన్నారు.

నాగోలు డివిజన్‌లో...

నాగోలు డివిజన్ బండ్లగూడ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రామ్‌రెడ్డి, టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త పాల్గొన్నారు. కార్యక్రమంలో నాగోలు డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంజులారెడ్డి, నాయకులు భవానీగౌడ్, నాగేల్లి సహదేవ్,





గౌతమ్, కందికంటి రాఘవేందర్‌గౌడ్, అరవింద్, అఖిల్‌గౌడ్, వంశీ, ప్రవీణ్, జైపాల్‌రెడ్డి, రోజ, అరుణ్, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

మన్సూరాబాద్: ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ 54వ పుట్టినరోజు వేడుకలను ఎల్‌బీనగర్ రింగ్ రోడ్డులో బుధవారం ఘనంగా నిర్వహించారు. కేక్‌ను కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పన్యాల జైపాల్‌రెడ్డి, మంజులారెడ్డి, పుల్లయ్య, పృథ్వీరాజ్, అక్రం, రోజారెడ్డి, ప్రకాష్, రమేశ్, కేవీఎస్‌రెడ్డి, ఆంజనేయులు, లక్ష్మి, వెంకటేశ్, విఠల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నోటు పుస్తకాల పంపిణీ

లింగోజిగూడ: లింగోజిగూడ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కందికంటి శ్రీధర్‌గౌడ్ ఆధ్వర్యంలో సరూర్‌నగర్‌లోని ప్రభు పాఠశాలలో కేక్ కట్ చేయించి 200 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణ, మల్లికార్జున్, వెంకట్‌రెడ్డి, రాజు, ఎండీ జాఫర్, ఎండీ షౌకత్, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

నత్తనడకన వరద నాలా పనులు

- సంవత్సరాలు గడుస్తున్నా పూర్తి కాని వైనం
- ప్రమాదకరంగా తవ్విన గుంతలు
- భయం భయంగా ముంపు కాలనీలు
- పనులు పూర్తి చేయాలంటున్న స్థానికులు



నాగోలు: కొత్తపేటలో సకాలంలో పూర్తి కావాల్సిన వరద నాలా పనులు నత్తనడకన కొనసాగుతున్నాయి. అసలే వర్షాకాలంతో పై కాలనీల నుంచి వచ్చే వరద నీరు దిగువన ఉన్న కాలనీ వాసులు మరోసారి తమకు ముంపు తప్పదని భయాందోళనకు గురువుతున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో పనులు ముందుకు సాగడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వ్యూహాత్మక నాలాల అభివృద్ధి కార్యక్రమం (ఎస్‌ఎన్‌డీపీ)లో భాగంగా ఎల్‌బీనగర్ నియోజకవర్గంలో కొత్తపేట డివిజన్‌లో గాయత్రిపురం నుంచి మూసీ వరకు వరద ముంపు శాశ్వత నివారణకు వరద నాలా అభివృద్ధి పనులను మూడు సంవత్సరాల క్రితం నాటి ప్రజాప్రతినిధులు మొదలు పెట్టారు. వర్షకాలం లోగా పనులను పూర్తి చేయాలని అధికారులకు, కాంట్రాక్టర్‌కు ముందే చెప్పినప్పటికీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగ ఉంది. గత సంవత్సరం జూన్ నాటికి వరద నాలా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటి వరకు వరద నీరు వెళ్లే బాక్స్ టైప్ పనులు 70 శాతం మాత్రమే పూర్తయ్యాయి. జీహెచ్‌ఎంసీ ఇంజనీర్లు పర్యవేక్షించకపోవడంతో కాంట్రాక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. రెండు, మూడేళ్లలో కురిసిన భారీ వర్షాలకు ఎల్‌బీనగర్ నియోజకవర్గ పరిధిలోని కొత్తపేట డివిజన్‌లో ఎస్‌ఆర్‌ఎల్ కాలనీ, బృందావన్ కాలనీ, నాగేశ్వర్‌రావు కాలనీ, సత్యనగర్‌కాలనీతో పాటు పలు కాలనీలు నీట మునిగాయి. దీంతో ప్రభుత్వం పెద్ద ఎత్తున బాక్స్ టైపు వరద నీరు డ్రైనేజీల నిర్మాణం కోసం శ్రీకారం చుట్టింది.

గుంతలు తవ్వి వదిలేశారు

బృందావన్ కాలనీలో బాక్స్ డ్రైయిన్ కోసం తీసిన గుంతలు అలాగే వదిలేయడంతో ప్రమాదకరంగా మారాయి. ఎస్‌ఆర్‌ఎల్ రోడ్డు మీద కూడ పెద్ద గుంతలు తీసి వదిలేశారు. ఇప్పిటికైన జీహెచ్‌ఎంసీ అధికారులు స్పందించి గుంతల వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

త్వరగా పూర్తి చేయాలి

కొత్తపేట డివిజన్ ఎస్‌ఆర్‌ఎల్‌కాలనీలో నత్తనడకగా నడుస్తున్న బాక్స్ డ్రైనేజీ పనులను త్వరగా పూర్తి చేయాలి. పనులు పూర్తి కాకుంటే వర్షకాలంలో పై నుంచి వచ్చే వరదతో కింది కాలనీ పూర్తిగా ముంపునకు గురవుతాయి. అధికారులు కాంట్రాక్టర్‌పై ఒత్తిడి తెచ్చి పనులు త్వరగా పూర్తి అయ్యేలా చూడాలి.

– సురేశ్, కొత్తపేట

వర్షపు నీరు వెళ్లేలా చర్యలు తీసుకోవాలి



నాగోలు: కాలనీల్లో వర్షపు నీరు సాఫీగా వెళ్లేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కొత్తపేట కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ సూచించారు. కొత్తపేట డివిజన్ మోహన్‌నగర్ బస్తీ హనుమాన్ ఆలయ ఆవరణలో డ్రైనేజీ వ్యవస్థ ధ్వంసమై ప్రజలకు ఇబ్బందిగా ఉంది. వర్షపు నీరు వచ్చినప్పుడల్లా రోడ్డు అంతా చెరువును తలపిస్తుంది. సమస్యను స్థానికులు కార్పొరేటర్‌కు వివరించడంతో బుధవారం పరిశీలించారు. జీహెచ్‌ఎంసీ ఏఈ మాతృనాయక్, జలమండలి అధికారులు, శానిటేషన్ సిబ్బందిని పిలిపించి డ్రైనేజీ నీళ్లు బయటకు రాకుండా లైన్ క్లియర్ చేయించారు. పలు సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో కొత్త తిరుమల, వెంకట్‌రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

25న డ్రగ్స్ డీ అడిక్షన్ అవేర్‌నెస్ వాక్

చాదర్‌ఘాట్: ఈనెల 25వ తేదీన ఉదయం జలవిహార్‌లో డ్రగ్స్ డీ అడిక్షన్‌పై అవేర్‌నెస్ వాక్ నిర్వహించనున్నట్లు రాష్ట్ర దివ్యాంగుల, వయో వృద్ధుల సంక్షేమశాఖ డైరెక్టర్ బి.శైలజ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి కమ్యూనిటీ ఎడ్యుకేటర్లు పాల్గొంటారని ఆమె తెలిపారు.

బకాయిలపై స్పెషల్ డ్రైవ్

డీజీఎం షీలారాణి

చాదర్‌ఘాట్ : మంచినీటి బకాయిలపై గురువారం నుంచి వారం రోజుల పాటు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు మలక్‌పేట డివిజన్ సర్కిల్–1 జలమండలి డీజీఎం షీలారాణి తెలిపారు. బుధవారం మలక్‌పేటలోని కార్యాలయంలో మాట్లాడుతూ.. ఒక్కొక్క డివిజన్‌కు ఏఈలతో పాటు ఇతర సిబ్బందిని నియమించి బకాయిలు వసూలు చేస్తామని తెలిపారు.

పీఎం కిసాన్ నిధుల విడుదల పట్ల హర్షం

మలక్‌పేట: ప్రధాని నరేంద్రమోదీ వారణాసిలో పీఎం కిసాన్ సమ్మాన్ నిధులు విడుదల చేయడం పట్ల బీజేపీ కిసాన్ మోర్చా భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు మడిగెల లక్ష్మారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. దిల్‌సుఖ్‌నగర్‌లో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రైతుల సంక్షేమానికి బీజేపీ కట్టుబడి ఉందన్నారు. 9.26 కోట్ల మంది రైతుల ఖాతాలో రూ.2 వేల చొప్పున జమ కానున్నాయన్నారు.

కేంద్ర మంత్రుల అభినందన సభకు కదలాలి

సైదాబాద్: శాసనసభ, లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని ఆదరించి మంచి స్థానాలు అందజేసినందుకు సెల్యూట్ తెలంగాణ పేరుతో నిర్వహిస్తున్న కేంద్ర మంత్రుల అభినందన సభను విజయవంతం చేయాలని బీజేపీ భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి కోరారు. బుధవారం సైదాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గురువారం మధ్యాహ్నం కేంద్ర మంత్రులు జి.కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లకు ఘన స్వాగతం పలికి పార్టీ రాష్ట్ర కార్యాలయం వరకు భారీ వాహన ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం పార్టీ కార్యాలయం వద్ద అభినందన సభ ఉంటుందని పేర్కొన్నారు. కేంద్ర మంత్రుల స్వాగత ర్యాలీ, అభినందన సభకు భాగ్యనగర్ జిల్లా నుంచి పార్టీ నాయకులు, అన్ని మోర్చాల నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొననున్నారని తెలిపారు.

గుడిసె వాసులకు న్యాయం చేయండి

సీఎం రేవంత్‌రెడ్డికి సీపీఐ నేతల వినతి



హయత్‌నగర్: పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీ పరిధిలోని కుంట్లూర్ రావినారాయణరెడ్డి కాలనీ సమీపంలో గుడిసెలు వేసుకున్న పేదలకు న్యాయం చేయాలని కోరుతూ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మంగళవారం రాత్రి సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ.. కుంట్లూర్ సర్వే నంబర్ 215–225లో ఉన్న సుమారు 100 ఎకరాల భూమి భూదాన్ బోర్డుకు చెందుతుందని.. సీపీఐ నేతల ఆధ్వర్యంలో వేల సంఖ్యలో పేదలు గుడిసెలు వేసుకున్నారని తెలిపారు. దాదాపు ఏడాదిన్నర నుంచి వారంతా అక్కడే నివాసముంటున్నారని స్పష్టంచేశారు. ఈ భూమి విషయమై కోర్టు ఇటీవల ప్రైవేట్ వ్యక్తులకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని.. ఈ నేపథ్యంలో గుడిసెలను ఖాళీ చేయాలని రెవెన్యూ, పోలీసు అధికారులు వారం రోజులుగా సీపీఐ నాయకులపై ఒత్తిడి తెస్తున్నారన్నారు. ఈ విషయమై స్పందించిన రేవంత్‌రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు సీపీఐ నేతలు తెలిపారు. సీఎంను కలిసిన వారిలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవీంద్రచారి, కౌన్సిల్ సభ్యుడు యాదిరెడ్డి, నాయకులు జంగయ్య, పర్వతాలు తదితరులు ఉన్నారు.

ఏబీవీపీ దిల్‌సుఖ్‌నగర్ కన్వీనర్‌గా హనుమాన్‌చారి

మలక్‌పేట: ఏబీవీపీ దిల్‌సుఖ్‌నగర్ జిల్లా కన్వీనర్‌గా రాగిఫణి హనుమాన్‌చారి నియమితులయ్యారు. ఇటీవల వరంగల్‌లో జరిగిన ఏబీవీపీ సమావేశాల్లో తనను జిల్లా కన్వీనర్‌గా నియమిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జానారెడ్డి ప్రకటించారని బుధవారం హనుమాన్‌చారి తెలిపారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. విద్యారంగ సమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తానన్నారు. కేజీ టూ పీజీ ఉచిత విద్యను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షుడిగా సయ్యద్ ఇస్మాయిల్

దిల్‌సుఖ్‌నగర్: కాంగ్రెస్ సేవాదళ్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడిగా మహేశ్వరం నియోజకవర్గం ఆర్‌కే పురం డివిజన్‌కు చెందిన సయ్యద్ ఇస్మాయిల్ నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ బుధవారం సేవాదళ్ రాష్ట్ర కార్యాలయంలో సయ్యద్ ఇస్మాయిల్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం సయ్యద్ ఇస్మాయిల్ మాట్లాడుతూ.. తన నియామకానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. రాబోయే జీహెచ్‌ఎంసీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటేందుకు సమన్వయంతో ముందుకు సాగుతానన్నారు.

ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

మన్సూరాబాద్: హయత్‌నగర్ మండల వ్యాప్తంగా అనుమతిలేని పాఠశాలలు, జీహెచ్‌ఎంసీ అనుమతులు లేకుండా నిర్మాణాలు పూర్తికాని భవనాల్లో పాఠశాలలు కొనసాగిస్తున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు శివకుమార్ డిమాండ్ చేశారు. పాఠశాలలో నోటు పుస్తకాలు, డ్రస్సులు, స్కూల్‌బ్యాగ్స్ అమ్ముతున్న హయత్‌నగర్ బొమ్మల గుడి సమీపంలోని కాకతీయ స్కూల్, గౌతమ్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలన్నారు. బుధవారం పాఠశాల ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాకతీయ స్కూల్ యాజమాన్యం అనుమతులు లేకుండా జీహెచ్‌ఎంసీ అనుమతి లేని భవనంలో తరగతులు కొనసాగిస్తున్నారని అన్నారు. మండల విద్యాధికారి ఎందుకు పర్యవేక్షించడం లేదని ప్రశ్నించారు. కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి గ్యార క్రాంతి, సహాయ కార్యదర్శి సామిడి వంశీవర్ధన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు అరుణ్‌కుమార్, నాయకులు వెంకటేశ్, బన్నీ, భాను, లక్ష్మణ్, గణేశ్, భరత్, నాగరాజు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



కాకతీయ స్కూల్ ఎదుట ధర్నా చేస్తున్న ఏఐఎస్‌ఎఫ్ నేతలు

ఘన స్వాగతం



నాగోలు: కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు బుధవారం బేగంపేట్ ఎయిర్ పోర్ట్‌లో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల సురేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు, ఐలయ్య, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

స్వాగతం పలికిన కార్పొరేటర్ కొప్పుల

మన్సూరాబాద్: కేంద్రహోంశాఖ సహాయమంత్రిగా బాధ్యతలు చేపట్టి బుధవారం రాష్ట్రానికి వచ్చిన బండి సంజయ్‌కుమార్‌ను శామీర్‌పేట ఔటర్‌రింగ్ రోడ్డు వద్ద మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి ఘన స్వాగతం పలికి సత్కరించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు క్లాం రవీందర్‌రెడ్డి, నాయకులు శ్రీధర్‌గౌడ్, హరీశ్‌రెడ్డి పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన అవసరం

మలక్‌పేట : విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన అవసరమని ట్రాఫిక్ ఎస్ఐ రాము అన్నారు. మలక్‌పేట ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నాగం చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా బుధవారం మూసారంబాగ్ స్వామి వివేకానంద హైస్కూల్లో విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శివకుమార్, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ రాము

డ్రైనేజీ పనులను సత్వరమే పూర్తి చేయాలి

కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్‌యాదవ్



నాగోలు: వర్షకాలం దృష్ట్యా కాలనీలో డ్రైనేజీ పైపులైన్ పనులను తొందరగా పూర్తి చేయాలని జలమండలి అధికారులకు నాగోలు డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ సూచించారు. బుధవారం జలమండలి అధికారులతో నాగోలులోని తన నివాసంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాలనీలో డ్రైనేజీ ఓవర్ ఫ్లో కాకుండా వాటిని కూడా సత్వరమే క్లియర్ చేయాలన్నారు. డివిజన్ పరిధిలో కాలనీ వాసులకు ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో జలమండలి డీజీఎం మాధవి, మేనేజర్ ప్రేమ్ సాగర్, అర్చన, ఏఈ రాకేశ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, సూపర్ వైజర్ రమేశ్, హుస్సేన్, బీజేపీ నాయకులు ఐలయ్య, నరేందర్‌రెడ్డి, మనోజ్ శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

కార్పొరేటర్ బానోతు సుజాతనాయక్



హస్తినాపురం: డివిజన్ పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాతనాయక్ అన్నారు. డివిజన్ పరిధిలోని అగ్రికల్చర్ కాలనీ నుంచి జయకృష్ణ ఎన్‌క్లేవ్ కాలనీ వరకు నిర్మిస్తున్న వరదనీటి కాలువ పనులను బుధవారం కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అభివృద్ధి పనుల్లో ప్రజలు భాగస్వాములవ్వాలన్నారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చంద్రమోహన్‌రెడ్డి, కాలనీ వాసులు జితేందర్‌రెడ్డి, సుబ్బారావు, శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన అమ్మవారి ప్రతిష్ఠాపన వేడుకలు



వనస్థలిపురం: వనస్థలిపురం సచివాలయనగర్‌లోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారి ప్రతిష్ఠాపన నవమ వార్షికోత్సవ వేడుకలు బుధవారం ముగిశాయి. అమ్మవారికి 108 కలశములతో అష్టోత్తర స్నాపన పంచామృత అభిషేకం, హోమం, పూర్ణాహుతి, 108 మంది మహిళలచే సామూహిక కుంకుమార్చన, అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం మహిళల కోలాటాలు, భజనలతో వనస్థలిపురం వీధుల్లో అమ్మ వారి ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ కో కన్వీనర్, ఐవీఎఫ్ తెలంగాణ అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ వేముల జయరాములు, ప్రధాన కార్యదర్శి అల్లాడి లక్ష్మీనారాయణ, కోశాధికారి గుంతా వెంకటస్వామి, ఆర్యవైశ్య సంఘం నాయకులు చింతల రవికుమార్, తడకమళ్ల రవికుమార్, విజయ్‌కుమార్, జగదీశ్వర్, రజనీకాంత్, రమేశ్, సురేశ్, ప్రధాన అర్చకులు పార్థసారధి తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా చర్యలు

కార్పొరేటర్ వెంకటేశ్వర్‌రెడ్డి



వనస్థలిపురం: కాలనీలల్లో డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని నాగార్జున కాలనీ, క్రిస్టియన్ కాలనీలలో జలమండలి, జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. పనులపై అధికారులతో చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాలనీవాసులు సమష్టిగా తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఈ ప్రజ్ఞ, కాలనీల నాయకులు మోహన్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కెనడాలో ఆకట్టుకున్న నగర నాట్య కళాకారిణి ప్రదర్శన



దిల్‌సుఖ్‌నగర్: కెనడాలో ఒంటారియో తెలుగు ఫౌండేషన్ (ఓటీఎఫ్) ఆధ్వర్యంలో టొరంటో గ్రాండ్ సినమాన్ బాంకెట్ హాల్‌లో సంగీతం, పద్యం, సాహిత్యం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో తెలుగు కమ్యూనిటీ బంధుమిత్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆర్‌కేపురం డివిజన్‌కు చెందిన సవ్యసాచి రెండు చేతులతో ఏక కాలంలో రాయగల దిట్ట, కూచిపూడి నందు గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధకురాలు, ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గ్రహీత, ఓటీఎఫ్ ఉగాది స్ఫూర్తి పురస్కార గ్రహీత కుమారి దేవులపల్లి సుమాలిక భరత నాట్య ప్రదర్శన ప్రేక్షకులని మైమరిపించిందని సుమాలిక కుటుంబ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రముఖ నటుడు తనికెళ్ల భరణి సుమాలికను అభినందిచారు.

22 నుంచి శ్రీవారి బ్రహ్మోత్సవాలు

చైతన్యపురి: గడ్డిఅన్నారం డివిజన్ కోదండరాంనగర్ కాలనీలోని అలివేలుమంగా సమేత వేంకటేశ్వరస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం నుంచి ఆరు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు ఆలయ అధ్యక్షుడు బిచినేపల్లి లక్ష్మీనరసింహారావు, కార్యదర్శి గంధం వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం ఆలయంలో బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రాలను ఆవిష్కరించారు. మొదటి రోజు సాయంత్రం విశ్వక్సేన పూజ అంకురార్పణ, ఆదివారం హయగ్రీవ ఇష్టి, సాయంత్రం దేవతా ఆహ్వానం, 24న సాయంత్రం ఎదుర్కోలు, 25న ఉదయం 10 గంటలకు స్వామివారి కల్యాణం, సాయంత్రం ఊరేగింపు ఉంటుందన్నారు. 27న ఉదయం మహా పూర్ణాహుతి, సాయంత్రం ఏకాంత సేవ కార్యక్రమాలతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.